పెద్దకథ

# ఇందుమతి

నాగినేని భాస్కరరావు

"టెలిగ్రాంసార్ !"

అన్న పిలుపుతో స్టాఫ్ రూమ్‌లో కూర్చుని నెక్స్ట్ క్లాస్ తీసుకొనడానికి లెసన్ ప్రిపేరవుతున్న నేను తలెత్తి చూసాను. టెలిగ్రాం రిసీవ్ చేసుకుంటూ గంట క్రితమే ఒకటి వచ్చిందే ఇది ఎవరి నుండి వచ్చింది చెప్మా!" అనుకుంటూ లోపల—ఏముందో అని చించాను

"ఇందుమతి చనిపోయినది. వెంటనే బయలుదేరి రావలెను."

చదవుకున్న నేను కొన్ని క్షణాల వరకు తేరుకోలేకపోయాను టైమ్ చూసుకొన్నాను సరిగ్గా మరో గంటలో అక్కడికి పోవడానికి ఒక రైలు వుంది.

త్వరగా కాలేజికి లీవు పెట్టి వెంకటేశం యింటికి వెళ్ళాను. అతను లేకపోవడంతో నేను ఫలానా చోటికి వెడుతున్నానని యింటికి వచ్చిన వెంటనే అక్కడికి బయలుదేరి రమ్మని అతనికో లెటరు వ్రాసి వాళ్ళ యింట్లో యిచ్చి అక్కడి నుండి యింటికి వచ్చి డబ్బు తీసుకొని ఆదరాబాదరా స్టేషనుకు వచ్చేసరికి ట్రైనుకు టైము అయింది.

రైలు క్రమంగా వేగాన్ని పెంచుకుంటూ స్టేషను దాటి ముందుకు పరుగెడతోంది. మనసంత కకావికలైన ఆలోచనలు వెనక్కు వాయు వేగాన వెళ్ళాయి.

* * *

కాలేజిలో ప్రవేశించిన తరువాత నన్ను ఆకర్షించినది ఇందుమతి. ఆమెను చూడందే ఒక్కరోజు కూడా ఉండలేకపోయే వాణ్ణి. ఆమెను పలుకరించాలని గంటల తరబడి మాట్లాడాలని నేను అనుకునే వాడిని. ఎప్పుడయినా నా వైపు చూస్తే నేనేదో లోకాలకు వెళ్ళే వాణ్ణి.

ఇందుమతి ఇందుమతి నా ఇందును చూడ కూడదని ఎవరయినా శాసిస్తే నేనేం చేస్తాను? నేనేం చేస్తాను? ఆమెను తలచుకోలేనిరోజు లేదు. ఆమె నాకలలోనికి రాని రాత్రిలేదు నిద్ర రాకపోయినా ఆమె కోసమని బలవంతాన నిద్ర తెచ్చుకొని—నిద్రతో బాటు ఒక కల తెచ్చుకొని నాలో నేను తృప్తి పడే వాడిని. ఆమె అందానికి మారు పేరని వేరు చెప్పనేల. ప్రతి రోజూ ఏమయినాసరే ఈరోజు ఆమెను పలుకరించాలి అనుకునే వాడిని. కాని తీరా ఆ సమయం వచ్చేసరికి ఆమెతో మాట్లాడటానికి సంకోచించే వాణ్ణి. నా ఆత్మాభిమానం అడ్డు వచ్చేది. మాట్లాడాలని చాలా సార్లు అనుకున్నాను. కాని అంతలోనే మళ్ళా విరమించుకునే వాడిని.

ఆమె ఎదురు పడితే ఆమె కండ్లలోనికి సూటిగా చూసే వాడిని. మా కండ్లు కలుసుకున్నప్పుడు మొదట్లో మొహం అదోలా పెట్టి తల వంచుకొని వెళ్ళిపోయేది. నా చూపులు ఆమెనొక్కసారి బాధ పెట్టేవా అన్నట్లుండేవి. అయినా సమక్షంలో వుంటేచాలు ఎంతో హాయి ప్రశాంతి కలిగేవి,

ఆమె మనస్సులోని భావన ఎలా వున్నా నా మనస్సు మాత్రం ఆమెను నా దాన్ని చేసుకోవాలని తహ తహలాడేది. చదివే చదువు తలకెక్కేది కాదు. మనస్సు దిటవు చేసుకొని చదివితే అరగంటలో బోరు కొట్టేది. శరీరంలో ఒక విధమైన బద్ధకం. ప్రేమ ప్రయత్నాలు, వాటి తాలూకు పాఠాలు ప్రారంభం కాలేదు. చేయాలన్నా ధైర్యం చాలేది కాదె. మనసు గుంజాట నపడేది. ఆమెను అనుభవించాలని దౌర్జన్యంగా నయినా నా బాధను తీర్చుకుందామంటే మానవత్వం, పాపం, మంచి, ధర్మం లాంటివి నాకడ్డు వచ్చేవి. పతితమయిన ఆత్మలో అశాంతిని పెట్టుకొని జీవించడం నాకు నరకప్రాయం.

* * *

ఒకరోజు మనస్సు బాగా లేక పోవడంచేత పబ్లిక్ గార్డెన్స్ వైపు వెళ్ళాను ఆ రోజు యింటి వద్దనుండి లెటరొచ్చింది అమ్మ జబ్బు మళ్ళీ తిరగబెట్టిందట. పంటలు సరిగా పండలేదనీ యింట్లో కట కటగా వుంది అనీ తమ్ముడు వ్రాసాడు.

అవును అష్టకష్టాలుపడి నాకు మాత్రం ఏలోటూ రాకుండా డబ్బు

[తరువాయి 26 వ పుట]

# ఇందుమతి

[ 7 వ పుట నుండి ]

పంపుతాడు నాన్న. నాన్నకు నేనంటే ప్రాణం. నన్ను పెద్ద చదువులు చదివించాలని, నేను పెద్ద ఉద్యోగం చేసి ఊళ్లేలాలని నాన్నగారి కోరిక నాన్న కోరికను ఈడేర్చాలనే నా ఆశయం. నేను ఆర్థికంగా బాధ పడటం ఆయనకు ఇష్టం లేదు.

నాకు మాత్రం యింటికి వెళ్ళినప్పుడల్లా వదిలిరా బుద్ధ యేది కాదు ఇల్లు గడుస్తున్న రీతి నన్ను కలచి వేసేది. కాని నేనేం చేయలేక పోయేవాడిని. కాని నా కర్తవ్యం సక్రమంగా నెరవేర్చాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని అనుకునేవాడిని. అలా తేలికగా ఆలోచించడం జరిగేదే కాని ఆచరణలోనికి వచ్చేసరికి బహు కష్టపడాల్సి వచ్చేది. చదువుదామని పుస్తకం తీస్తే ఏవో ఆలోచనలు ఏవో ఆకారాలు మనస్సుకు తట్టేవి.

ఆలోచనతో చాలా కాలం గడిచిపోయింది. అప్పుడే చీకటి పడింది. లైట్లు కూడా వేశారు వెంటనే లేచి రూమ్‌కు నడక ప్రారంభించాను. పరధ్యానంగా నడుస్తున్నానేమో కాలికి రాయి తగిలి ముందుకు తూలి పడబోయా. కాని నన్నెవరో క్రింద పడకుండా ఆపారు ఆ స్పర్శతో మళ్ళీ మామూలు ప్రపంచంలోనికి వచ్చాను. నన్ను క్రింద పడకుండా ఆపిన పుణ్యాత్ముడెవరో థాంక్స్ చెపుదామని తలెత్తాను. కనిపించింది పుణ్యాత్ముడు కాదు పుణ్యాత్మురాలు.

నిరంతరం నేను మనసులో ఆరాధిస్తున్న నా ప్ర...యారాధి దే...వి.

ఇందుమతి నాఎదురుగా వుంది. పేదకు పెన్నిధి దొరికి నట్లయింది. నా కళ్ళ మీద నాకే అనుమానం వచ్చింది. కొన్ని క్షణాల పాటు మాట్లాడదామనుకుంటూనే మాట్లాడరాక ఆమెనే చూస్తూ నిలబడిపోయాను.

"ఏమండీ! అంత పరధ్యానంగా నడిస్తే ఎలా?"

"సా...సా...సారీ!" అంటూ తడబడిగుటకలు మింగాను. "ఎందుకలా కంగారు పడతారు. సారీ చెప్పడానికి మీరేం తప్పు చేసారు" గల గలా నవ్వు.

"క్షమించండి నా మనస్సేం బాగు లేదు. పరధ్యానంగా నడుస్తుంటే..." నా మాటలు పూర్తి కాకుండానే—

"ఇంటి కెళ్తున్నారా?" అడిగింది

"ఆ! అవును...యింటకే వెడుతున్నాను..." అంటూ గబగబా ముందుకు నడిచాను. నా అమాయకత్వానికి, భయానికి ఆమె నా వెనుక జాలిగా చూడ్డం నాకు తెలిసింది కాదు.

అనుకోకుండా జరిగిన సంఘటన ఆశ్చర్యపరిచింది. అప్పటి నా పిరికితనానికి నా మీద నాకే సిగ్గేసింది. దేవతల అనుగ్రహం ఏదో వుండి వుంది, లేకపోతే వెదకబోయిన తీగ కాలికెందుకు తగుల్తుంది! ఆ సంఘటనతో కాస్తంత బాధ మరిచిపోయి కూనీరాగాలు తీసికొంటూ ఉల్లాసంగా రూముకు చేరుకున్నాను. చక చక వంట కానిచ్చి భోజనం చేసి నిద్రకుపక్రమించాను ఆ రాత్రంతా తీయటి కలలతో గడిపి వేసాను

* * *

మరునాటిరోజు ఆమె కనిపించినప్పుడు నేనామె కేసి (ధైర్యం తెచ్చుకొని) చూసి నవ్వాను ప్రతి దరహాసం చిందించింది ఆమె.

"అరేయ్ మాట్లాడించిరాడింభకా! ఛాన్సుపోతేరాదు" అన్నాడు లోపలి వాడు.

"అమ్మో! యింత మంది చూస్తుండగానా ఛ! నీకసలు సిగ్గులేదు. ఊర్కో" అన్నాడు పై వాడు.

హ్హ హ్హ! అయ్యో! కామ మూర్తి గారూ! యిటువంటి విషయాల్లో మంచి, చెడూ, పెద్దా, చిన్నా అని నక్షత్రాలు లెక్కిస్తూ కూర్చుంటే తిథులు చూస్తూ ఊరుకుంటే నీవు జీవితంలో ప్రేమించలేవు. సరికదా నిన్ను ప్రేమించిన అమ్మాయి కూడా కొంత కాలం చూసి చూసి వెనుకకుపోతున్న నీ ఆలోచనలను అసమర్థతగా భావించి చక్కా మరొకడిని చూసుకుంటుంది. దేర్ ఫోర్! (కాబట్టి) డియర్ ఖానూ! ప్రేమాయణంలోని మొదటి ఘట్టాన్ని ప్రారంభించు" అన్నాడు లోపలి వాడు

పై వాడు మాత్రం ససేమిరా అని మొదట మొరాయించినా మరల ఆలోచించి లోపల వానితో జతకలిపాడు. ఇదంతా క్షణాల్లో జరిగిపోయింది. అంతలో ఆమె నన్ను దాటి పోబోయే సమయం రానే వచ్చింది. నేను విష్ చేసాను. ఆమె కూడా విష్ చేసి నా కేసి ఒక చూపు విసరి వెళ్ళిపోయింది.

"ఏమండీ!" అన్నయ్యా పిలిచాను మొత్తానికి ఎలాగైతేనేం! ఆమె ఆగింది ఏమన్నట్లు

"మీ కభ్యంతరం లేకపోతే మీ క్లాసు నోట్సు ఓ మారు యిస్తారా!" అన్నాను.

"అరే! మీకు నా నోట్సు కావాల్సిన

[తరువాయి 30 వ పుట]

## ఇందుమతి

[ 26 వ పుట నుండి ]

అవసరమేం వచ్చింది? మీకు క్లాస్ మ్యాంటెంటు 'దూ!" అంది ఆమె.

"అలా విసుక్కోకండి గత వారంలో నేను రెండు క్లాసులకు అటెండు కాలేదు. అందుకని..." అంటూ నసిగాను

"ఓహో! అయితే నానోట్సు కావాల్సి వచ్చిందా మీకు. మీ బాయ్ ఫ్రెండ్స్ లేరా?" అంది మాటలు కొంచెం కటువుగానే వున్నాయి

"చచ్చాంరా బాబూ! చూడరా నీ మాటవిని మాట్లాడితే చిక్కులో పడుతున్నాను. ఛీ ఛీ నీ వెప్పుడూ యింతే ఇప్పుడేం చేయమంటావ్ చావమంటావా" అంటూ పై వాడు లోపలి వాడి(తో) మీద విసుక్కున్నాడు.

"తొందర పడితే ఎలానాయనా" అంటూ లోపలి వాడు ఓదార్పు యిచ్చాడు.

"అబ్బె! అదేం కాదండీ మా వాళ్ళ దగ్గర వుందిగానీ సరిగా లేదు అయినా అంతగా అభ్యంతర పడుతున్నారేమని" అడిగాను నేను కొంచెం తడబడతూ నాతడం బాటును గమనించి మాట్లాడకుండా తన నోట్సును నా కిచ్చింది

"ఎప్పుడివ్వమంటారు?" అడిగాను థాంక్స్ చెబుతూ. "మీ పని కాగానే యివ్వండి" అని ఆమె అక్కడి నుండి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళే వైపే చూస్తూ కనుచూపు దాటాం. నేనక్కడినుండి లైబ్రరీ వైపు బయలు దేరాను.

నాలుగడుగులు వేశానో లేదో వెంకటేశం ఉరుకుతూవచ్చి అమాంతం నా మీద పడ్డంతపనిచేసి.

ఏంరా భాను! భామా

"ఏంరా భాను!... భామా భామా కలాపంలో పడ్డావే! ఎంతవరకువచ్చింది కథ" అని అడిగాడు

"ఏమిట్రా వెధవాయ్! భామా కలాపమేంటి? కథేమిటి? అడిగాను.

[ సశేషం ]

---

## ప్రకటన

రేపల్లె డి॥ మునసబు కోర్టులో

Guntur D. M. C

Sc. 443/68 E. P.464/70

బొర్రా నాగేశ్వర రావు వాది.

కేసన ధనలక్ష్మి ప్రతివాది.

వాది తరపు షెడ్యూలు

గుంటూరు డి॥ రేపల్లె సబ్ డి॥ కూచినపూడి గ్రామంలో ప్రతివాది తాలూకు జప్తు అయి వేలం కావలసిన స్థిరాస్తి

డి॥ సె॥ 808/1బి రు 10.00 శిస్తు గల యం-50 ట్లుకు హద్దులు. తూర్పు వాకా వీరయ్య

దక్షిణం పంటబోదె పడమర కొండి పర్తి వెంకటసుబ్బారావు వుత్తరం వాకా వీరయ్య

ఈ హద్దుల మధ్య యం-50ట్లు మాగాణికి సరియగు 20 22-48 చదరపు మీటర్లు ( ) 12-8-60 తేదీన ప్రతివాది కేసన వెంకటేశ్వర్లు పేర రు. 2000 లు వ్రాయించి యిచ్చిన హామీదస్తావేజున్ను, (ఁ) ది1-5-62 న ప్రతి వాది స్వామి శేషగిరి రావు పేరట్కి రు 800/- లుకు వ్రాయించి యిచ్చినట్లు కనబడే హామీ దస్తావేజులు కున్నూ లోబడి కిమ్మతు రు. 00 -

వేలం వాయిదా 16-8-71

(సం) నేతి వెంకటరమణ

B. A. B. L.

వాది తరపు వకీలు,

---

## వేలం ప్రకటన

మ. రా. శ్రీ. నందిగామ్ టబ్కారు డి॥ ము॥ కోర్టులో.

E. P. 132/70 O. S. 53/70.

పెసల శంకరయ్య వాది

Vs

యస్. నరశింహ్మారెడ్డి ప్రతివాది.

పై దావాలో ప్రతి వాది యొక్క స్వాధీనానుభవంలో యుండే ఇ పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో 2-8-71వ. తేదీ వుదయం 10 గం॥లకు బహిరంగముగా వేలం వేయబడును. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొనవచ్చును. యితర వివరములు వాది అడ్వోకేటుగారి ఆఫీసులో కాని పై కోర్టు నాజరు ద్వారా కాని తెలుసుకోవచ్చును

వేలం వాయిదా 2-8-71

యస్. రామక్రిష్ణయ్య

వాది అడ్వొకేటు.

---

RATNAM'S N OIL

(పై పూతలకు మాత్రమే)

అంగనరములు బలహీనతచెంది చిన్నదైనచో తిరిగి యధాప్రకారముఅయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గల స్పెషలు రకము అర్జంటు గుణమునకు రూ 25 లు చిన్న సీసా రూ 10 లు. టపాఖర్చులు రూ 2 లు. పైకం పంపాలి.

డా॥ రత్నం సన్స్

(Estd. 1904)

మలకపేట బిల్డింగ్సు, అజంపూరా మార్కెట్ వద్ద, హైద్రాబాద్ 36

(ఆంధ్రప్రదేశ్)